


గ్రౌండ్స్‌లో 'తెలంగాణ గర్జన' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఆ తర్వాత ఏప్రిల్ 27న వరంగల్‌లో 'తెలంగాణ జైత్రయాత్ర' పేరుతో భారీ బహిరంగ సభ జరిపారు. దీనికి 15 లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. ఈ జనసంద్రాన్ని చూసి సభకు అతిథులుగా వచ్చిన మాజీ ప్రధాని దేవేగౌడ, అజిత్‌సింగ్ వంటి నాయకులు అచ్చెరువొందారు. కేసీఆర్ పోరాటానికి, ప్రజల బలమైన ఆకాంక్ష జత కలవడంతో తెలంగాణ రాష్ట్రం తప్పక సిద్ధిస్తుందని ఆశించారు. అదే సంవత్సరం జిల్లా కేంద్రాల్లోనే కాకుండా కొల్లాపూర్ కోలాహలం, నాగర్‌కర్నూల్ నగారా, సింగూరు సింహగర్జన, ఓరుగల్లు వీరగర్జన, కరీంనగర్ కదనభేరి, ఇందూరు కదిలింది, ఖమ్మం పోరుసభ, పోలవరం గర్జన, తెలంగాణ ఆత్మగౌరవ సభ, తెలంగాణ, సూర్యాపేట శంఖారావం ఇలా ఒకటా రెండా తక్కువ వ్యవధిలోనే కేసీఆర్ తాలూకా కేంద్రాల్లోనూ భారీ బహిరంగసభలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనివార్యతను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేశారు. 2001లో మొదలైన బీఆర్‌ఎస్ బహిరంగ సభల భేరీ కేసీఆర్ ఆమరణదీక్షతో దిగివచ్చిన కేంద్రం 2009 డిసెంబర్ 9వతేదీన ప్రకటించింది. కానీ, పక్షం రోజుల్లోపే మాట వెనక్కి తీసుకోవడంతో డిసెంబర్ 16న వరంగల్ వేదికగా 'తెలంగాణ మహాగర్జన' చేశారు. దాదాపు 25లక్షల మంది ఈ సభకు హాజరయ్యారు. గాంధీజీ దండియాత్ర, మార్టిన్ లూథర్‌కింగ్ పోరాటం వంటి మహాపోరాటాలతో పోల్చదగిన సభగా, ప్రపంచంలోని పది మహాజన సమ్మేళనాలతో ఈ మహాగర్జనను పోలుస్తూ న్యూయార్క్ టైమ్స్ ప్రత్యేక కథనాన్ని సైతం ప్రచురించటం తెలంగాణ ధిక్కార ప్రకటనకు తార్కాణం.

**మాట తప్పిన కేంద్రంపై మహాపోరు...**

కేసీఆర్ ఆమ'రణ'దీక్షతో దిగివచ్చిన కేంద్రం సీమాంధ్ర నేతల చేష్టలకు, ప్రలోభాలకు తలొగ్గింది. 2009 డిసెంబర్ 9 ప్రకటనపై డిసెంబర్ 23న యూటర్న్ తీసుకున్నది. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అని కేంద్రం ప్రకటించిన సంతోషం 13 రోజులైనా మిగలలేదు. కేంద్రం ప్రకటించిన మరుక్షణమే మరోఆలోచన లేకుండా రాజకీయ పట్టుదలకు పోకుండా, చాంపియన్‌షిప్ కోసం పోటీపడకుండా, భేషజాలకు పోకుండా కేసీఆర్ స్వయంగా కాంగ్రెస్ నేత జానారెడ్డికి ఇంటికి వెళ్లారు. 'ఇప్పటిదాకా తెలంగాణ కోసం



## ధగధగలు... మిలమిలలు

ప్రభుత్వాలకు ప్రజల యోగక్షేమాల పట్ల ఉన్న చిత్తశుద్ధిని, పాలకుడి దక్షతను ఉన్నతాధికారులు బేరీజు వేసి చూసుకోవటం పరిపాటి. ప్రజల కోణంలో పాలించటం, ప్రజల అవసరాలు తీర్చటం అన్నదే పాలకుల ధర్మంగా కేసీఆర్ బెంచ్‌మార్క్‌ను సెట్ చేశారు. కేసీఆర్ పాలనాదక్షతకు జిల్లాల పునర్విభజన, సాగునీటి రంగంలో కాళేశ్వరం ప్రాజెక్టు, తెలంగాణ కీర్తిని ఆకాశమంత ఎత్తుకు నిలిపిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, శాంతిభద్రతల్లో మేటిగా నిలిచే కమాండ్ కంట్రోల్ సెంటర్, జిల్లాకో మెడికల్ కాలేజి, దేశ వ్యవసాయ రంగ ముఖచిత్రానికి మార్గదర్శిగా నిలిచిన రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్... ఇలా అభివృద్ధిలో, సంక్షేమంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపారు. ఫలితంగా తలసరి ఆదాయంలో జాతీయ సగటుకన్నా రెండు రెట్లు సాధించటం, సగటు విద్యుత్ వినియోగంలో నెంబర్ వన్‌గా తెలంగాణ నిలవటం, హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలపటం, టీఎస్ ఐపాస్ ద్వారా నూతన పారిశ్రామిక విధానం ఇలా అనేక రంగాల్లో తెలంగాణను బీఆర్‌ఎస్ అగ్రస్థానానికి చేర్చింది. ఈ నేపథ్యంలో వీటినీ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సంరంభం వేడుకగా తెలంగాణలో ప్రతి వ్యక్తికీ చేర్చాలని పార్టీ భావిస్తున్నది.




